బాల్కొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వేముల

బోధన్ మున్సిపల్ కార్యాలయంలో..

బోధన్‌లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో

ఆర్మూర్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాజేశ్వర్‌రెడ్డి, పార్టీ నాయకులు..

డిచ్‌పల్లిలోని బీఆర్ఎస్ మండల కార్యాలయం వద్ద ..

జడ్పీ కార్యాలయంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు..

ఏడో బెటాలియన్‌లో కమాండెంట్ పి.సత్యనారాయణ

రుద్రూర్ ఫుడ్ సైన్స్ కళాశాలలో..

కోటగిరిలో బీఆర్ఎస్ పార్టీ, జాతీయ జెండాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

జిల్లా వ్యాప్తంగా జాతీయ పతాకం ఆవిష్కరణ

కంఠేశ్వర్, జూన్ 2: జిల్లాలో సోమవారం రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ సంఘాలు, బీఆర్ఎస్ నాయకులు పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకలకు రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తన ప్రసంగం ద్వారా వివరించారు. ఈ వేడుకల్లో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, సీపీ సాయిచైతన్య, డీసీసీబీ చైర్మన్ రమేశ్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, డీఎఫ్‌వో వికాస్ మీనా, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, పురప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను సన్మానించారు. జిల్లా బాలభవన్, ఇతర డ్యాన్స్ అకాడమీల కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పేరిణి నృత్య ప్రదర్శనతో పాటు ఆత్మరక్షణ అవశ్యకతను చాటుతూ కర్రసాము విద్యను ప్రదర్శించారు. సతీశ్ డ్యాన్స్ మాస్టర్ నేతృత్వంలో శివ ఆర్ట్స్ కళాకారులు పేరిణి నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నది. సిద్ధార్థ కళా క్షేత్రం విద్యార్థులు శివస్తోత్రంపై సాంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు. శివాని నాట్యాలయం చిన్నారులు గిరిజన సంస్కృతిని చాటేలా లంబాడా నృత్యంతో తమ ప్రతిభను చాటుకున్నారు. చైర్మన్ అనిల్ ఈరవత్రి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, సీపీ సాయిచైతన్య, ఇతర అధికారులు కళాకారుల వద్దకు వెళ్లి వారిని అభినందించి జ్ఞాపికలు బహూకరించారు. జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. బీసీ సంక్షేమశాఖ, గృహ నిర్మాణం, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పౌరసరఫరాలు, వైద్యారోగ్యం, అగ్నిమాపక, రవాణా శాఖల శకటాలు పోటాపోటీగా ప్రదర్శనలో పాల్గొన్నాయి. రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తూ నిరంతరం నిఘా కోసం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశపెట్టిన డ్రోన్ వ్యవస్థను పరిచయం చేస్తూ ప్రయోగాత్మకంగా పనితీరును ప్రదర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, అటవీ, పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య జిల్లా వైద్యారోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమం, నీటిపారుదల, ఫిషరీస్, విద్యాశాఖ ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథితో కలిసి కలెక్టర్, ఇతర అధికారులు స్టాళ్లను సందర్శించారు. రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు.

జడ్పీ కార్యాలయంలో..

రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని జడ్పీ కార్యాలయంలో ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జడ్పీ సీఈవో సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి

జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న అమరవీరుల స్మారక స్తూపం వద్ద రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, పోలీస్ కమిషనర్ సాయిచైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ..

వినాయక్‌నగర్, జూన్ 2: నిజామాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో ఇన్‌చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కనక దుర్గ జాతీయ జెండాను ఎగరవేసి వందన సమర్పణ చేశారు. జూనియర్ సివిల్ జడ్జిలు గోపీకృష్ణ, ఖుష్బూ ఉపాధ్యాయ్‌తో పాటు బార్ అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు. నిజామాబాద్ పోలీస్ క్యాంప్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. డీఐజీ క్యాంప్ కార్యాలయం ఆవరణలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో అదనపు డీసీపీ రామచంద్రరావ్, పోలీస్ కార్యాలయంలో సీసీఆర్‌బీ ఏసీపీ రవీందర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి

జిల్లా కోర్టులో ఇన్‌చార్జి ప్రధాన న్యాయమూర్తి కనకదుర్గ

టీయూలో జెండాకు వందనం చేస్తున్న వైస్‌చాన్స్‌లర్ టి.యాదగిరిరావు

జక్రాన్‌పల్లిలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జాతీయ జెండా ఎగురవేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇందల్వాయిలో బీఆర్ఎస్ నాయకులు..

రెంజల్‌లో..

వేల్పూర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయం వద్ద..

రుద్రూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

భీమ్‌గల్‌లో బీఆర్ఎస్ నాయకులు..

పొతంగల్ బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ నాయకులు..

నవీపేటలో బీఆర్ఎస్ నాయకులు..

కమ్మర్‌పల్లి బీఆర్ఎస్ కార్యాలయం వద్ద..

అమెరికాలోని డల్లాస్ నగరంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలతో పాటు బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను నిర్వహించగా పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ధర్పల్లి మాజీ ఎంపీపీ నల్ల సారికా హన్మంత్‌రెడ్డి దంపతులు రజతోత్సవ వేడుకల్లో పాల్గొని కేటీఆర్‌ను కలిశారు. ఆ దంపతులను కేటీఆర్ ఆప్యాయంగా పలుకరించి పార్టీ పటిష్టత కోసం కృషిచేయాలని కోరారు.

– ధర్పల్లి, జూన్ 2

రిలే దీక్షకు బీఆర్ఎస్ సంఘీభావం

రిలే దీక్ష చేస్తున్న పేద ప్రజలకు సంఘీభావం ప్రకటిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవీపేట, జూన్ 2: అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ రెండు రోజులుగా మండల కేంద్రంలో టెంట్ వేసుకొని రిలే నిరాహార దీక్ష చేస్తున్న పేద ప్రజలకు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు సోమవారం సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు తెడ్డు పోశెట్టి, దొంత ప్రవీణ్‌కుమార్, న్యాలకంటి అబ్బన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేయడంలో విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అర్హులైనవారికి ఇండ్లు మంజూరు చేసి న్యాయం చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. బీజేపీ నాయకులు సైతం వారికి సంఘీభావం ప్రకటించారు. సంఘీభావం తెలిపిన వారిలో బీఆర్ఎస్ నాయకులు సూరిబాబు, లోకం నర్సయ్య, గైని సతీశ్, నరహరి, విఠల్ తదితరులున్నారు.

ఇండ్ల కమిటీలో అఖిల పక్ష పార్టీలను చేర్చాలి..

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల కమిటీలో అఖిల పక్ష పార్టీలను చేర్చాలని సీపీఎం మండల కార్యదర్శి నాయక్వాడ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్ష చేస్తున్న పేదలకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు.

అమరవీరుల స్తూపాన్ని విస్మరించిన ప్రభుత్వం

● శుభ్రపరిచి పూలమాలలు వేసిన బీజేపీ నాయకులు

తెలంగాణ అమరవీరుల స్తూపాన్ని శుభ్రపర్చి నివాళులర్పిస్తున్న నాయకులు

బోధన్, జూన్ 2: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి ప్రతియేటా జరిగే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ స్థూపాన్ని శుభ్రపర్చి పూలమాలలు, విద్యుత్ దీపాలతో అలకరించడం ఆనవాయితీగా వస్తున్నది. అయితే, ఈసారి అమరవీరుల స్థూపాన్ని పట్టించుకోలేదు. స్థూపం అలంకరణ కోసం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అధికారులు ఇక్కడ నివాళులు అర్పించలేదు. దీన్ని గమనించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు స్థూపం వద్దకు చేరుకుని శుభ్రంచేశారు. అనంతరం పూలమాలలు వేసి అమరవీరులకు నివాళులు అర్పించారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

ఇందల్వాయి, జూన్2: మండలంలోని లింగాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మాదిగి సాయవ్వ మృతి చెందగా మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి, గౌరారం తాజా మాజీ సర్పంచ్ ఇమ్మడి లక్ష్మి బాధిత కుటుంబానికి అంత్యక్రియల కోసం రూ.5 వేలను అందించారు. నాయకులు సాయిలు, బైకం నరేశ్, గొల్ల రాజు, సుధీర్, యువకులు పాల్గొన్నారు.

జిల్లా సాహితీవేత్తలకు 'జాగృతి' సత్కారం

హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ కవిత

రాజును సత్కరిస్తున్న కవిత

ఖలీల్‌వాడి/డిచ్‌పల్లి, జూన్ 2: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ సారస్వత పరిషత్‌లో సోమవారం తెలంగాణ జాగృతి నిర్వహించిన తెలంగాణ యువ కెరటాలు యువకవి సమ్మేళనంలో అతిథులుగా పాల్గొన్న నిజామాబాద్ ప్రముఖులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సత్కరించారు. వ్యాఖ్యాతగా వ్యవహరించిన హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్, కీలక ప్రసంగం చేసిన తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాళేశ్వరం శంకరం, ఆత్మీయ అతిథిగా హాజరైన కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత రమేశ్, కార్తీక్‌నాయక్, తెలంగాణ జాగృతి సాహిత్య విభాగం జిల్లా కన్వీనర్ తిరుమల శ్రీనివాస్ ఆర్య, కవితా గానం చేసిన తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థి రాజు ఈ సత్కారం అందుకున్న వారిలో ఉన్నారు.

తహసీల్ కార్యాలయం తనిఖీ

మోస్రా (చందూర్), జూన్2: మోస్రా మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయాన్ని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సోమవారం తనిఖీ చేశారు. మంగళవారం నుంచి పలు గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్న నేపథ్యంలో రైతుల నుంచి వ్యవసాయ భూములపై వస్తున్న ఫిర్యాదులు, సమస్యలను పరిష్కరించే దిశగా పని చేయాలని సూచించారు. తహసీల్దార్ మారుతి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కత్తితో దాడి చేసి పరారీ..

వినాయక్‌నగర్, జూన్2: ద్విచక్ర వాహనంపై వస్తున్న వ్యక్తిపై కత్తితో దాడి చేసి, ఆటోలో ఉన్న ఇద్దరు వ్యక్తులు పరారయ్యారు. వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి కథనం మేరకు.. ఆదివారం మధ్యాహ్నం నగరంలో మహ్మద్ షఫీ అతని భార్యతో కలిసి బైక్‌పై వెళ్తున్నారు. నగరంలోని దేవీరోడ్డు చౌరస్తా వద్ద వారి ముందు వెళ్తున్న ఆటోను అకస్మాత్తుగా డ్రైవర్ ఆపాడు. దీంతో ఆటో వెనకాల బైక్‌పై వెళ్తున్న షఫీ అతని భార్య కిందపడిపోయారు. ఆటోను ఎందుకు ఆపావని షఫీ ఆటో డ్రైవర్‌ను అడిగినందుకు ఆటోలో ఉన్న డ్రైవర్‌తోపాటు మరోవ్యక్తి కత్తితో దాడి చేసి పారిపోయాడు. షఫీ చేతికి గాయమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి, వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్‌హెచ్‌వో వెల్లడించారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో 'కాకతీయ' విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సందీప్ కులకర్ణి, వైస్ ప్రిన్సిపాల్ విధితాగౌడ్

ఖలీల్‌వాడి, జూన్ 2: జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025 ఫలితాల్లో కాకతీయ కళాశాల విద్యార్థులు సాయి సర్వజిత్ 347, ఎల్.శివ 1299, ఎం.సంకీర్త్ 6383, జి.వేదాక్షర్ 9524 అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు విద్యాసంస్థల చైర్‌పర్సన్ సీహెచ్.విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఐఐటీ/నీట్/ఎంసెట్ అకాడమిక్ డైరెక్టర్ రామోజీరావు మాట్లాడుతూ తమ విద్యార్థులు జిల్లాస్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ సత్తా చాటారన్నారు. డైరెక్టర్ సీహెచ్.తేజస్విని మాట్లాడుతూ ఈ అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి ఐఐటీ, నీట్, ఎంసెట్ అకాడమీలోని ప్రత్యేక పాఠ్య ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధన, యాజమాన్య నిరంతర పర్యవేక్షణ, వారంతాపు పరీక్షలే ముఖ్య కారణమని పేర్కొన్నారు. తొలి ప్రయత్నంలో వీరు ఆలిండియా ర్యాంకులు సాధించారని తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సందీప్ కులకర్ణి, వైస్‌ప్రిన్సిపాళ్లు విధితగౌడ్, శ్యామ్, జ్యోత్స్న, అధ్యాపకులు అభినందించారు.

ఉషోదయ కళాశాల విద్యార్థికి 1102వ ర్యాంక్ ..

ఎ.విష్ణువర్ధన్

బోధన్, జూన్ 2: పట్టణంలోని ఉషోదయ జూనియర్ కళాశాల విద్యార్థి ఎ.విష్ణువర్ధన్‌కు జేఈఈ అడ్వాన్స్‌డ్ – 2025 ఫలితాల్లో అఖిలభారత స్థాయిలో 1102వ ర్యాంక్ వచ్చింది. కళాశాలలో ఇంటర్మీడియెట్‌ను రెగ్యులర్‌గా చదువుతూ, అదే కళాశాలలో జేఈఈ –నీట్ అకాడమీ కోచింగ్‌ను ఈ విద్యార్థి తీసుకున్నాడు. ప్రస్తుతం వెలువడిన ఫలితాల్లో ఎస్టీ కేటగిరిలో ఆల్ ఇండియా ర్యాంక్ 1102 సాధించిన విష్ణువర్ధన్‌ను ఆ కళాశాల చైర్మన్ వి.సూర్యప్రకాశ్, డైరెక్టర్ వి.దుష్యంత్ అభినందించారు.

ముగిసిన టీయూసీఐ మహాసభ

ఖలీల్‌వాడి, జూన్2: టీయూసీఐ జిల్లా ప్రథమ మహాసభ సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడారు. టీయూసీఐ జిల్లా మహాసభలో గత పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించుకున్నారు. మహాసభలో పలు తీర్మానాలను చేశారు. ఈ మహాసభలో టీయూసీఐ నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం.నరేందర్, ప్రధాన కార్యదర్శిగా ఎం.సుధాకర్, ఉపాధ్యక్షులుగా వెంకన్న, రాజేశ్వర్, సహాయ కార్యదర్శులుగా మల్లేశ్, కిషన్, కోశాధికారిగా సాయన్న, సభ్యులుగా మురళి, లక్ష్మణ్, రాజేశ్వర్, కిరణ్, లక్ష్మి, రేహానా, ఫాతిమా, లింగం, రవి, గంగాధర్, మక్కన్న, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. నూతన కార్యవర్గంతో టీయూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం ప్రతిజ్ఞ చేయించారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

రుద్రూర్, జూన్2: రుద్రూర్ మండల కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి తహసీల్దార్ తారాబాయి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి గంగాధర్, మండల నాయకులు మాజీ సర్పంచ్ శేఖర్, మాజీ జడ్పీటీసీ నారోజి గంగారాం, విండో మాజీ చైర్మన్ పత్తి రాము పాల్గొన్నారు.

పోలీస్ పెట్రోలింగ్ డ్రోన్ ప్రారంభం

వినాయక్‌నగర్, జూన్2: నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అసాంఘిక కార్యకలపాలను అరికట్టేందుకు కొత్త టెక్నాలజీని వినియోగిస్తున్నారు. పెట్రోలింగ్ నిర్వహించే డ్రోన్‌ను సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సం సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో టీజీఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రారంభించారు. ఎక్కడైనా నేరం జరిగితే వెంటనే చర్యలు తీసుకునేందుకు నైట్ విజన్ సామర్థ్యం గల డ్రోన్లను వినియోగించనున్నారు.

ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా, భారత జవాన్లకు మద్దతుగా మండల కేంద్రంలో వివిధ పార్టీలు, వర్గాల నాయకులు, ప్రజలు సోమవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. – పొతంగల్, జూన్ 2

విద్యుత్ సరఫరాలో అంతరాయం

బాల్కొండ, జూన్ 2 : సబ్‌స్టేషన్ పరిధిలోని ఏజీఎల్ ఫీడర్లకు రెండు రోజుల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ కిషన్ సోమవారం తెలిపారు. బాల్కొండ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నేపథ్యంలో బాల్కొండ, కిసాన్‌నగర్ గ్రామాల్లో మంగళ, బుధవారం రెండు రోజుల పాటు వ్యవసాయ ఫీడర్లకు ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఇద్దరిపై కేసు నమోదు

నవీపేట, జూన్ 2: ఒకరిపై ఒకరు పరస్పర దాడికి పాల్పడిన ఘటనలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై మోహన్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని యంచ గ్రామానికి చెందిన ప్రవీణ్‌కుమార్ తన భార్య లహరితో పాటు పలువురు మహిళలను బస్సు ఎక్కించేందుకు గ్రామ బస్టాండ్ వద్దకు వచ్చాడు. బాసర వైపు నుంచి వస్తున్న నిజామాబాద్ డిపో–1కు చెందిన ఆర్టీసీ బస్సు ఖాళీగా వెళ్తున్నప్పటికీ డ్రైవర్ శ్రీధర్ బస్సును యంచ బస్టాండ్ వద్ద ఆపలేదు. దీంతో మహిళల విన్నపం మేరకు యంచ గ్రామ మాజీ సర్పంచ్ లహరి భర్త ప్రవీణ్‌కుమార్ బస్సును వెంబడించి ఎందుకు బస్సు ఆపలేదని డ్రైవర్ శ్రీధర్‌ను మందలించాడు. దీంతో డ్రైవర్, ప్రవీణ్‌కుమార్ మధ్య ఘర్షణ జరిగింది. ఒకరిపై ఒకరు దాడి చేసుకోగా ప్రవీణ్‌కుమార్ ముక్కుకు గాయమైంది. దీంతో ఇద్దరూ ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఇద్దరి ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై పేర్కొన్నారు.

నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

కోటగిరి/రుద్రూర్/మోస్రా (చందూర్)/ఆర్మూర్‌టౌన్/ మాక్లూర్, జూన్2: రైతుల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం నుంచి గ్రామ గ్రామాన భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు కోటగిరి తహసీల్దార్ గంగాధర్ సోమవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈనెల 20వ తేదీ వరకు నిర్వహించనున్న సదస్సులో భూ తగాదాలు, రికార్డు లోపాలు, హక్కుల స్పష్టత తదితర అంశాలపై రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రుద్రూర్ మండలంలో అధికారులు రెండు బృందాలుగా ఏర్పడి రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు తహసీల్దార్ తారాబాయి తెలిపారు. ఈనెల 3న సిద్దాపూర్, బొప్పాపూర్, 4న రాయకూర్, అంబం, 5న రాణంపల్లి, అక్బర్‌నగర్, 6న చిక్కడ్‌పల్లి, రాయకూర్, 9న కొండాపూర్, 10న లింగాపూర్ గ్రామాల్లో రైతు సమస్యలు పరిష్కరించనున్నట్లు తెలిపారు.

చందూర్ మండలంలో నిర్వహించనున్న సదస్సుల వివరాలను ఉప తహసీల్దార్ ఆయేషా ఫాతిమా సోమవార ఒక ప్రకటనలో వివరించారు. మంగళవారం ఘన్‌పూర్, బుధవారం లక్ష్మాపూర్, గురువారం కారేగాం, శుక్రవారం మేడ్‌పల్లి, ఈనెల 9న చందూర్ గ్రామాల్లో ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు దరకాస్తు చేసుకునేందుకు దరఖాస్తు ఫారాలు ఒక రోజు ముందుగానే గ్రామ పంచాయతీల్లో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ నెల 3 నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్ సోమవారం తెలిపారు. మాక్లూర్ మండలంలోని 21 రెవెన్యూ గ్రామాల్లో మంగళవారం నుంచి సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఆకుల శేఖర్ తెలిపారు. తహసీల్దార్ పర్య వేక్షణలో 10 గ్రామాల్లో ఒక టీం, నాయబ్ తహసీల్దార్ పద్మలత పర్యవేక్షణలో 11 గ్రామాల్లో మరో టీం పాల్గొంటుందని పేర్కొన్నారు.